మావోయిస్టు మల్లయ్యకు కన్నీటి వీడ్కోలు

మల్లయ్య మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న పౌర హక్కులు, ప్రజా సంఘాల నాయకులు

కమాన్‌పూర్/పాలకుర్తి, డిసెంబర్7: మూడు దశాబ్దాల పాటు మావోయిస్టు పార్టీలో ఉద్యమ ప్రస్థానం సాగించి, ఎన్‌కౌంటర్‌లో మృతిచెందిన పాలకుర్తి మండలం రాణాపూర్‌కు చెందిన ఏగోలపు మల్లయ్య అలియాస్ మధుకు కుటుంబ సభ్యులు, పౌర హక్కుల, ప్రజా సంఘాల నాయకులు కన్నీటి వీడ్కోలు పలికారు. శనివారం స్వగ్రామంలో అంత్యక్రియలు నిర్వహించగా, అంతిమయాత్ర హోరుగా సాగింది. చిన్ననాటి మిత్రులు, పౌర హక్కుల సంఘం నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, సానుభూతి పరులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి, మల్లయ్య భౌతికకాయంపై పూలమాల వేసి నివాళులర్పించారు. మల్లయ్య భౌతికకాయాన్ని ప్రత్యేక వాహనంలో ఉంచి ఊరేగింపుగా అంతియాత్ర నిర్వహించగా, గ్రామస్తులు పూలు వెదజల్లి నీరాజనం పలికారు. కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరు మున్నీరయ్యారు. మల్లయ్య భౌతికకాయం వద్ద ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటం వద్ద వారు చేసిన ఆక్రందనలు చూపరులను కంటతడి పెట్టించాయి. కాగా, కళాకారుల ఆటాపాట.. పలు సంఘాల నాయకులు, సానుభూతి పరుల నినాదాలతో రాణాపూర్ దద్దరిల్లింది.

సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

దేశంలో జరుగుతున్న బూటకపు ఎన్‌కౌంటర్లపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని పౌర హక్కుల సంఘం నేత కుమారస్వామి డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రేవంత్ సర్కారు గద్దెనెక్కినంక ఏడాది కాలంలో జరిగిన నాలుగు ఘటనలపై హైకోర్టు జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. బూటకపు ఎన్‌కౌంటర్లపై ప్రజాస్వామ్యవాదులు, ప్రజ లు ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన అవసరం ఉందని రాజకీయ ఖైదీల విముక్తి కమిటీ నేత రవీందర్ స్పష్టం చేశారు. కాగా, తన భర్తది ముమ్మాటికీ బూటకపు ఎన్‌కౌంటరేనని మల్లయ్య భార్య మీనా ఆవేదన వ్యక్తం చేశారు. 32 ఏళ్ల పాటు అడవి బాట పట్టి ఉద్యమం చేస్తున్న తన భర్త ఎన్‌కౌంటర్‌లో చనిపోయాడంటే ఎలా నమ్మాలని ప్రశ్నించారు. 2024 జనవరి 1 నుంచి జరిగిన ఎన్‌కౌంటర్లు అన్నీ ప్రభుత్వ హత్యలేనని పౌర హక్కుల సంఘం నాయకులు ఆరోపించారు. రాజ్యాంగం కల్పించిన ఆదివాసీ అటవీ చట్టాల్లోని పేసా చట్టం 5, 6వ షెడ్యూల్‌ను అమలు చేయాలని, మావోయిస్టు పార్టీతో శాంతియుత చర్చలు జరపాలంటూ అంతిమ యాత్రలో ప్లెక్సీలతో ప్రదర్శన చేపట్టారు.

అప్రమత్తంగా ఉండాలి

పెద్దపల్లి, డిసెంబర్7: అకాల వర్షాల దృష్ట్యా రైతులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వాతావరణ శాఖ సమాచారం ప్రకారం జిల్లాలో మూడు రోజులపాటు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. కొనుగోలు కేంద్రాలు, కల్లాల వద్ద ఆరబెట్టిన ధాన్యం తడవకుండా ముందస్తు జాగ్రత్తగా టార్పాలిన్లు కప్పుకోవాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పు డు రైస్‌మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. అలాగే కేజ్‌వీల్స్ ట్రాక్టర్ రోడ్లపై నడిపితే మొదటిసారిగా ₹1,000 జరిమానా, రెండోసారి వాహనం సీజ్ చేస్తామన్నారు.

9న ఐటీఐ అప్రెంటిషిప్ మేళా

జ్యోతినగర్ (రామగుండం), డిసెంబర్ 7: రామగుండంలోని ప్రభుత్వ ఐటీఐలో సోమవారం ఉదయం 10గంటలకు ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిషిప్ మేళా నిర్వహించనున్నట్లు ఐటీఐ ప్రిన్సిపాల్ సురేందర్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఐటీఐ పూర్తి చేసిన అభ్యర్థులు అప్రెంటిషిప్‌కు ప్రభుత్వ వెబ్‌సైట్‌లో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఈ మేళాలో బసంత్‌నగర్ కేశోరాం సిమెంట్, ఆదర్శ ఆటోమోటీవ్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఆదిత్య ప్రైవేట్ లిమిటెడ్, ఉషా ఇంటర్నేషనల్ లిమిటెడ్, రెనె ఇండస్ట్రియల్ లిమిటెడ్ కంపెనీలు పాల్గొంటాయన్నారు.

శానిటేషన్ పనుల తనిఖీ

ముత్తారం, డిసెంబర్ 7: అడవిశ్రీరాంపూర్‌లో శానిటేషన్ పనులను డీఎల్‌పీవో కే సతీష్ శనివారం తనిఖీ చేశారు. ఆయన వెంట మండల పంచాయతీ అధికారి ఎస్ గోవర్ధన్, పంచాయతీ కార్యదర్శి మల్లేశ్వరి, టీ ఫైబర్ సిబ్బంది ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★Looking for 1-4 yrs. Sales and Marketing Experience profiles in Paints Industry. Working across AP & TS. VG Paintings Industry. Cantact: 9494998833.
NT-326903_All

కావలెను

★ వాటర్ ప్లాంట్‌లో వాటర్ సప్లయ్ చేయుటకు లైసెన్స్ కలిగిన డ్రైవర్లు మరియు హెల్పర్స్ కావలెను. భోజనం మరియు రూం+చపతి కలదు. మరిన్ని వివరాలకు సంప్ర॥ కిరణ్ వాటర్ ప్లాంట్ భగత్‌నగర్, కరీంనగర్. సెల్: 6262229222
NTK-335556

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 9182 777 571
9182 777 189

ఆటోల బంద్ విజయవంతం

● ఆటో డ్రైవర్ల సంక్షేమంపై దృష్టిసారించాలి ● ఉపాధి కల్పించాలని ఆటో యూనియన్ నేతల నిరసన

సుల్తానాబాద్: తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఆటో యూనియన్ సభ్యులు

పెద్దపల్లి టౌన్, డిసెంబర్ 7: జిల్లా కేంద్రంలో శనివారం ఆటోల బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ జేఏసీ అధ్యక్షుడు మంద రవికుమార్ మాట్లాడుతూ, ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించకుంటే త్వరలో అసెంబ్లీని ముట్టడి నిర్వహిస్తామని హెచ్చరించారు. ఆటో డ్రైవర్లు ఐక్యంగా ఉంటూ ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధంగా ఉండాలన్నారు. ఇక్కడ జేఏసీ నేతలు కాసిపేట రాజయ్య, అంబాల శంకర్, సదానందం, గాజుల రాజశేఖర్, మట్ట నర్సయ్య, చిలుముల కుమార్, ఎనగందుల నాంపల్లి ఉన్నారు.

జూలపల్లి, డిసెంబర్ 7: ఆటో యూనియన్ జేఏసీ ఆధ్వర్యంలో అన్ని గ్రామాల్లో ఆటోలను డ్రైవర్లు ఎక్కడికక్కడ నిలిపేసి నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు రూ.12వేల చొప్పున జీవన భృతి చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇక్కడ ఆటో యూనియన్ మండలాధ్యక్షుడు మద్దెల నరేశ్, ఉపాధ్యక్షుడు మహ్మద్ అయూబ్, ప్రధాన కార్యదర్శి వేల్పుల సందీప్, కోశాధికారి మార్క రమేశ్, కార్యదర్శి మహంకాలీ, తదితరులు ఉన్నారు.

ఓదెల, డిసెంబర్ 7: కొలనూర్‌లో శనివారం ఆటో డ్రైవర్లు గ్రామంలో ఆటోలను ర్యాలీగా తిప్పి నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని కోరారు. ఇక్కడ మాజీ సర్పంచ్ ఢిల్లీ శంకర్, ఆటో యూనియన్ నాయకులు వెంకటేశ్, రేగుల శ్రీనివాస్, మార్క శ్రీనివాస్, రాజేశం, తిరుపతి, మోహన్ తదితరులు ఉన్నారు.

కమాన్‌పూర్, డిసెంబర్ 7: మండలంలో అన్ని గ్రామాల ఆటో డ్రైవర్లు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సంక్షేమంపై దృష్టి సారించాలని, లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

సుల్తానాబాద్, డిసెంబర్ 7: రాష్ట్ర ఆటో యూనియన్ పిలుపు మేరకు శనివారం సుల్తానాబాద్‌లో 400మంది ఆటో డ్రైవర్స్ యూనియన్ సభ్యులు పట్టణంలో ర్యాలీ నిర్వహించి, తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా జిల్లా ఆటో డ్రైవర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎనగందుల నాంపెల్లి మాట్లాడుతూ, ఆటో డ్రైవర్లకు నెలకు రూ.12వేల జీవనభృతి ప్రకటించాలన్నారు. ఇక్కడ బండ సురేశ్, పెగడ ఆంజనేయులు, కొటగిరి స్వామి, పల్లె శ్రీనివాస్, శనిగరపు అశోక్, సదయ్య, అకుల అరుణ్, తదితరులు ఉన్నారు.

తమ న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చాలని శనివారం ఆటో డ్రైవర్లు చేపట్టిన ఆటోల బంద్ విజయవంతమైంది. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించడంతో ఉపాధిలేక.. ఈఎంఐలు కట్టలేక.. జీవితాలు రోడ్డునపడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సంక్షేమంపై దృష్టిసారించి తగిన చర్యలు తీసుకోవాలని, లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. వెంటనే ఏడాదికి ₹12 వేల చొప్పున జీవన భృతి చెల్లించాలని కోరారు.

- పెద్దపల్లి టౌన్/సుల్తానాబాద్/జూలపల్లి/ఓదెల/కమాన్‌పూర్/, డిసెంబర్ 7

మాట్లాడుతున్న పాఠశాల ఎండీ రమాదేవి

పిల్లలను సెల్‌ఫోన్లకు దూరంగా ఉంచాలి

ధర్మారం, డిసెంబర్ 7: పిల్లలను సెల్‌ఫోన్లకు దూరంగా ఉంచి.. వారి ఉజ్వల భవిష్యత్‌ను కాపాడాల్సిన బాధ్యత తల్లిదండ్రులేదనని ప్రముఖ సైకాలజిస్ట్ సుధీర్ సాంద్ర సూచించారు. శనివారం మండల కేంద్రంలోని గౌతమ బుద్ధ ఫంక్షన్‌హాల్‌లో స్థానిక సాయి మణికంఠ మోడ్రన్ హై స్కూల్ కరస్పాండెంట్ జైన సురేశ్‌కుమార్, మేనేజింగ్ డైరెక్టర్ జైన రమాదేవి ఆధ్వర్యంలో వండర్ జూబ్లీ పేరిట 1 నుంచి 5 వ తరగతి చదువుతున్న విద్యార్థుల తల్లులకు ప్రత్యేకంగా మోటివేషన్ క్లాస్ నిర్వహించారు. మొబైల్స్ ఫోన్ వాడకం ద్వారా కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. పాఠశాలకు పంపేటప్పుడు తల్లులు తమ పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలని కరస్పాండెంట్ సురేశ్‌కుమార్, ఎండీ రమాదేవి సూచించారు.

'క్షయ' లక్షణాలపై అవగాహన కల్పించాలి

సుల్తానాబాద్‌రూరల్, డిసెంబర్ 7: క్షయ వ్యాధి లక్షణాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని డీఎంహెచ్‌వో ప్రసన్నకుమారి సూచించారు. సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని సమావేశ మందిరంలో శనివారం నిక్షయ్ శిబిరం వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఇక్కడ ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్, కన్వీనర్ కావేటి రాజగోపాల్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెంకటేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ శ్రీ డీవీ ఎస్ మూర్తి, డబ్ల్యూహెచ్‌వో కన్సల్టెంట్ డాక్టర్ విష్ణు, క్షయ వ్యాధి నిర్మూలన ప్రోగాం అధికారి డాకేవీ సుధాకర్‌రెడ్డి, డిప్యూటీ డీఎంహెచ్‌వోలు డా రవిసింగ్, డా శ్రీరాములు, ఐఆర్‌సీఎస్ ప్రతినిధులు, సిబ్బంది ఉన్నారు.

వెంకట్రావుకు ఐఎన్టీయూసీలో నో ఎంట్రీ

గోదావరిఖని, డిసెంబర్ 7: సీనియర్ కార్మిక నేత, కాంగ్రెస్‌లో కొనసాగుతున్న బీ వెంకట్రావును ఎట్టి పరిస్థితుల్లో ఐఎన్టీయూసీలో చేర్చుకోవద్దని యూనియన్ తీర్మానించడం సంచలనం రేపుతున్నది. కాంగ్రెస్‌కు అనుబంధంగా ఉన్న ఐఎన్టీయూసీలో సీనియర్ కార్మిక నాయకుడికి చోటు లేదని ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి పాల్గొన్న సమావేశంలోనే నిర్ణయం జరుగడంతో ఇప్పటికే వెంకట్రావు వర్గీయులుగా ఉంటూ ఐఎన్టీయూసీలో చేరిన నాయకులు, కార్యకర్తల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. శనివారం హైదరాబాద్ నారాయణగూడ ఐన్టీయూసీ కార్యాలయంలో జరిగిన సెంట్రల్ కమిటీ సమావేశానికి సెక్రటరీ జనరల్ జనక్‌ప్రసాద్ అధ్యక్షత వహించగా, జాతీయ అధ్యక్షుడు సంజీవ రెడ్డి పాల్గొన్నారు. సమావేశంలో ఇతర అంశాలు చర్చించినప్పటికీ కాంగ్రెస్‌లో చేరిన వెంకట్రావుకు ఎట్టి పరిస్థితుల్లో ఐఎన్టీయూసీలో స్థానం కల్పించవద్దని సమావేశంలో తీర్మానం చేశారు. అయితే గతంలో ఐఎన్టీయూసీలో పనిచేసి ఆ తర్వాత తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘంలో చేరిన వెంకట్రావు, గత అసెంబ్లీ ఎన్నికలకు ముందుగా జరిగిన పరిణామాల్లో టీబీజీకేఎస్‌ను వదిలి మళ్లీ కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్‌లో చేరిన వెంకట్రావు ఇటీవల కాలంలో ఐఎన్టీయూసీలో తిరిగి స్థానం కల్పించాలని కోరుతూ కోల్‌బెల్ట్‌కు చెందిన మంత్రులు, ఇతర ముఖ్య నాయకులతో లాబీయింగ్ చేస్తున్నట్లు తెలిసింది. అయితే ఐఎన్టీయూసీలో కీలక నేతగా ఉన్న రాష్ట్ర కనీస వేతనాల కమిటీ చైర్మన్ జనక్‌ప్రసాద్‌కు, వెంకట్రావుకు గతంలో ఉన్న వైరుధ్యాల నేపథ్యంలో అతడిని ఐఎన్టీయూసీలో తీసుకోకుండా ఒక పథకం ప్రకారం సమావేశం ఏర్పాటు చేసి తీర్మానం చేయించినట్లుగా ప్రచారం జరుగుతున్నది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్‌కు చెందిన ఎమ్మెల్యేలను కాంగ్రెస్‌లో చేర్చుకుంటున్న క్రమంలో కాంగ్రెస్‌లోనే ఉన్న వెంకట్రావును మాత్రం కాంగ్రెస్ అనుబంధ ఐఎన్టీయూసీలో చేరకుండా అడ్డుకోవడం వివాదాస్పదంగా మారింది.

మాట్లాడుతున్న ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి

దివ్యాంగుడికి ఉచితంగా కృత్రిమ అవయవాలు అందజేస్తున్న లయన్స్ క్లబ్ బాధ్యులు

వికలాంగులకు కృత్రిమ అవయవాలు

కోల్‌సిటీ, డిసెంబర్ 7: అంగవైకల్యంతో బాధపడేవారికి రామగుండం లయన్స్ క్లబ్ అండగా ఉంటుందని క్లబ్ మాజీ డిస్ట్రిక్ గవర్నర్ ముద్దసాని ప్రమోద్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక లయన్స్ భవన్‌లో అంగవైకల్యంతో బాధపడుతున్న నిరుపేదలకు కృత్రిమ అవయవాలను పంపిణీ చేశారు. ఇక్కడ క్లబ్ అధ్యక్షుడు పీ మల్లికార్జున్, సెక్రటరీ ఎల్లప్ప, కోశాధికారి గోవర్ధన్ రెడ్డి, సీనియర్ లయన్స్ తానిపర్తి విజయలక్ష్మి, గంగాధర్, రాజేందర్, తిలక్ చక్రవర్తి, మనోజ్‌కుమార్, వీరేశం, ఆంజనేయులు, కోలేటి శ్రీనివాస్, రమణయ్య, త్రివేది, భిక్షపతి, తదితరులు ఉన్నారు.

ఆర్మ్డ్ హెడ్‌క్వార్టర్స్ తనిఖీ

ఫర్టిలైజర్‌సిటీ, డిసెంబర్ 7: రామగుండం పోలీస్ కమిషనరేట్‌లోని ఆర్మ్డ్ హెడ్ క్వార్టర్‌ను శనివారం వార్షిక తనిఖీలో భాగంగా అడిషనల్ డీసీపీ అడ్మిన్ సీ రాజు తనిఖీ చేశారు. కార్యాలయంలోని రికార్డ్స్, బెల్ఫ్ ఆర్మ్స్, బీడీ టీమ్, డాగ్ స్క్వాడ్‌లను పరిశీలించారు. ముందుగా సాయుధ దళ పోలీసుల సమీకరణ కవాతుకి హాజరై గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం సెర్మొనల్ డ్రిల్‌సిబ్బంది పరేడ్‌ను సందర్శించారు. ఇక్కడ ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఆర్ఐలు దామోదర్, శ్రీనివాస్, మల్లేశం, సంపత్, ఆర్ఎస్ఐలు ఉన్నారు.

సమ్మె బాటలో సమగ్రశిక్ష ఉద్యోగులు

పెద్దపల్లి రూరల్, డిసెంబర్ 7: విద్యాశాఖలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులంతా శనివారం జిల్లా కేంద్రానికి చేరుకుని మండల విద్యాధికారి కార్యాలయంలో సమావేశమయ్యారు. వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులంతా సంబంధిత ఉద్యోగులతో మాట్లాడారు. రాష్ట్ర సంఘం పిలుపు మేర కు ఈనెల 10 నుంచి నరవధిక సమ్మె చేపట్టనున్నట్లు తెలిపారు.

ఇన్నోవేషన్స్‌పై దృష్టిసారించాలి

రామగిరి, డిసెంబర్ 7: ఇంజినీరింగ్ విద్యార్థులు ఇన్నోవేషన్స్‌పై ప్రత్యేక దృష్టిసారించాలని సింగరేణి రెస్క్యూ జీఎం కే శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. రెండు రోజులుగా మంథని ఇంజినీరింగ్ కళాశాలలో మెకానికల్ డిపార్ట్‌మెంట్ నిర్వహిస్తున్న ఆర్థోబోటిక్స్, రోబోటిక్స్ జాతీయ స్థాయి వర్క్‌షాప్ శనివారం ముగిసింది. కళాశాల ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ముగింపు కార్యక్రమానికి జీఎం హాజరై, ప్రసంగించారు. ప్రతిభావంతులైన ఇంజినీరింగ్ విద్యార్థులు మైనింగ్‌లో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించే విధంగా రోబోలను తయారు చేయాలన్నారు. గనుల్లో ఉద్యోగుల రక్షణ కోసం పరికరాలను కనిపెట్టాలన్నారు. ప్రిన్సిపాల్ శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ, ఎలక్ట్రికల్స్, ఎలక్ట్రానిక్స్ మెకానికల్‌లో ఉపయోగించుకొని ఎలా అద్భుతాలు సృష్టించవచ్చో రెండు రోజులపాటు నిర్వహించిన వర్క్‌షాప్ ద్వారా విద్యార్థులు నేర్చుకున్నారన్నారు. ఇక్కడ ఇన్నోవియన్స్ టెక్నాలజిస్ట్ శిక్షకులు సతీశ్ వచినాలా, ఫ్యాకల్టీ అడ్వయిజర్ స్వప్న, స్టూడెంట్ కోఆర్డినేటర్ లోకేశ్, శ్రీనాథ్, లావణ్య, సంగీత ఉన్నారు.

ఆగని అంగన్‌వాడీల పోరాటం

కోల్‌సిటీ, డిసెంబర్ 7: గోదావరిఖని విఠల్‌నగర్‌లో గల అంగన్‌వాడీ కేంద్రంలో హెల్పర్ జగదీశ్వరికి న్యాయం జరగాలని అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు చేస్తున్న న్యాయ పోరాటం మూడో రోజు కొనసాగింది. స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఆవరణలో శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు టీచర్లు, హెల్పర్లు బైఠాయించి నిరసన దీక్ష చేపట్టగా, జిల్లా సంక్షేమశాఖ అధికారి వేణుగోపాల్ సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత సెంటర్ హెల్పర్ జగదీశ్వరి వయసు అర్హత లేదని చెప్పి అక్కడి నుంచి వెళ్లిపోయారు. అయినప్పటికీ టీచర్లు, ఆయాలు దీక్షను కొనసాగించారు. టీఎన్‌జీవో అనుబంధ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్ల సంఘం జిల్లా అధ్యక్షురాలు స్వర్ణలత మాట్లాడుతూ, 12ఏండ్లుగా విఠల్‌నగర్ సెంటర్‌లో హెల్పర్‌గా పని చేస్తున్న జగదీశ్వరికి వయసు అర్హత లేదని చెబుతున్న అధికారులు.. మరీ మార్కండేయ కాలనీకి చెందిన మరో హెల్పర్‌కు తప్పుడు నివాస పత్రం ఇచ్చిందని చెబుతున్నా.. ఉలా ప్రమోట్ చేశారని ప్రశ్నించారు. జగదీశ్వరికి న్యాయం జరిగేంత వరకు భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు.

సాయికీర్తికి అరుదైన పురస్కారం

కమాన్‌పూర్, డిసెంబర్ 7: మండల కేంద్రానికి చెందిన పొన్నం రేణుక-ముక్తీశ్వర్‌గౌడ్ దంపతుల కూతురు సాయికీర్తికి అరుదైన పురస్కారం లభించింది. ఒడిశాలోని అగ్రికల్చర్ కాలేజీలో గత శుక్రవారం రాష్ట్రపతి ద్రౌపదిముర్ము అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంఎస్సీ అగ్రికల్చర్ విభాగం ప్రథమశ్రేణిలో సాయికీర్తి గోల్డ్‌మెడల్ సాధించింది. తల్లిదండ్రుల ప్రోత్సాహం, గురువుల అత్యుత్తమ బోధనతోనే తనకు ఈ విజయం దక్కిందని సీయికీర్తి తెలిపారు.

కార్మిక సమస్యలపై

ప్రభుత్వాలకు పట్టింపేది?

జ్యోతినగర్, డిసెంబర్ 7: కార్మిక సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పట్టింపులేదని హెచ్ఎంఎస్ జాతీయ కార్యదర్శి సుదర్శన్‌రావు మండిపడ్డారు. శనివారం ఎన్టీపీసీలోని ఓ ప్రైవేట్ హోటల్‌లో జరిగిన హెచ్ఎంఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మా ట్లాడారు. కార్మికులను కట్టు బానిసలుగా తయారు చేసేందుకు కేంద్రం నాలుగు లేబర్‌కోడ్ చట్టాలను తీసుకువచ్చిందన్నారు. కార్మిక హక్కుల అమలుకు కేంద్రంలో, రాష్ట్రంలో పట్టించుకునే నాథుడే కరువైనట్లు ఆరోపించారు. ఇక్కడ హెచ్ఎంఎస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కార్యదర్శి రామారావు, ఉపాధ్యాక్షులు సీహెచ్ ఉపేందర్, పీ నర్సయ్య, కుమారస్వామి, కార్యదర్శి ఈశ్వరప్రసాద్, శ్రీనివాస్ ఉన్నారు.

క్రీడాకారులకు అభినందనలు

జ్యోతినగర్ (రామగుండం), డిసెంబర్ 7: న్యూఢిల్లీలో నిర్వహిస్తున్న ఎస్‌జీఎఫ్ జాతీయ స్థాయి కరాటే పోటీలకు తెలంగాణ నుంచి ఎంపికైన క్రీడాకారులు శనివారం సాయంత్రం న్యూఢిల్లీకి బయలుదేరారు. రామగుండం రైల్వేస్టేషన్‌లో రాష్ట్ర టీమ్‌కు డీఈవో డీ మాధవి, జిల్లా ఎస్‌జీఎఫ్ సెక్రటరీ కొమురోజు శ్రీనివాస్ అభినందనలు తెలిపారు. క్రీడాకారులకు డీఈవో ట్రాక్ షూట్‌లు అందజేశారు. అండర్-17లో బాలికల విభాగం నుంచి సిరిచందన, రూపశ్రీ, హసిని, తగరపు శ్రీహితరాజ్, శ్రీహరిణి, అనుష్క, ఐశ్వర్య, బాలుర విభాగం నుంచి సాత్విక్, ఆదిత్యతేజ్, శ్రావణ్, అన్వేశ్, సుభాశ్, శ్రీచరణ్, ఫైయాజొద్దీన్, హర్షవర్ధన్, హర్షతేజ, ఇస్మాయిల్, మల్లేశ్ అబ్దుల్లా ఉన్నారు. ఇక్కడ జిల్లా కరాటే అసోసియేషన్ ప్రతినిధులు తగరపు శంకర్, వడ్డెపల్లి సురేశ్, కరాటే శ్రీనివాస్, పవన్, శ్రీనివాస్ ఉన్నారు.

యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించాలి

రామగిరి, డిసెంబర్ 7: యంత్రాలను పూర్తి స్థాయిలో వినియోగించి నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని సంస్థ డైరెక్టర్ డీ సత్యనారాయణరావు పేర్కొన్నారు. శనివారం అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టు ఆవరణలో ₹11లక్షలతో నిర్మించిన విశ్రాంతి గది, ₹22కోట్లతో కొనుగోలు చేసిన జీసీఎల్ 215కు చెందిన రెండు ఎఫ్‌బీఎల్ యంత్రాలను ఆయన ప్రారంభించారు. ఇక్కడ ఏపీఏ జీఎం వెంకటేశ్వర్లు, కార్పొరేట్ భూగర్భగనుల విభాగం జీఎం రఘురాంరెడ్డి, గుర్తింపు సంఘం జనరల్ సెక్రటరీ రాజ్‌కుమార్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ వైవీ రావు, ప్రాతినిధ్య సంఘం బ్రాంచ్ సెక్రటరీ సమ్మయ్య, ఇంజినీర్ యాదవయ్య, పీవో నాగేశ్వరరావు, మేనేజర్ జనార్దన్, ఇంజినీర్ రఘురాం, డీజీఎం రాజేంద్రకుమార్, అధికారులు వేణుకుమార్, రవిచంద్ర, ఫిట్ సెక్రటరీలు శ్రీనివాస్, కొమురయ్య ఉన్నారు.

ఘనంగా పర్వతాల మల్లన్న కల్యాణోత్సవం

మల్లన్న ఆలయం వద్ద మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

ధర్మారం, డిసెంబర్ 7: మండల కేంద్రంలోని మల్లన్న గుట్టపై శనివారం పర్వతాల మల్లన్న కల్యాణోత్సవం ఘనంగా జరిగింది. ఒగ్గు పూజారులు ఆలయం ఎదుట పెద్దపట్నం వేసి దేవుడికి తొలిబోనం సమర్పించారు. మల్లన్న-కేతమ్మ, మేడలమ్మకు కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో గుట్టపైకి వచ్చి స్వామివారి కల్యాణోత్సవాన్ని తిలకించారు. షష్ఠి (దండి) వారాలు ప్రారంభమయ్యాయని, ప్రతి ఆదివారం, బుధవారం మల్లన్న పట్నాలు వేస్తామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఇక్కడ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు ఆవుల రాజేశం, కోశాధికారి దాగేటి శంకరయ్య, శ్రీ కృష్ణ యాదవ సంఘం అధ్యక్షుడు తుమ్మల కొమురయ్య, కోశాధికారి నలిగేటి గట్టయ్య, యాదవ సంఘం నేతలు దాగేటి ఉదయ్‌యాదవ్, ఆవుల నర్సయ్య, తుమ్మల రాజేశం, పోతర్ల ఓదెలు, ఈరవేని శ్రీనివాస్, దాగేటి భూమయ్య ఈదుల శ్రీనివాస్ ఉన్నారు.

లబ్ధిదారులకు 'డబుల్' ఇండ్లు కేటాయింపు

జ్యోతినగర్, డిసెంబర్7: ఎన్టీపీసీ పట్టణం జంగాలపల్లి వద్ద తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ హయాంలో నిర్మించిన 634డబుల్ బెడ్రూం ఇండ్లను శనివారం లబ్ధిదారులకు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ కేటాయించారు. స్థానిక లక్ష్మీనరసింహ గార్డెన్‌లో 23మంది దివ్యాంగుల కోసం గ్రౌండ్‌ఫ్లోర్‌లో ఉన్న 224 ఇండ్ల కోసం వేర్వేర